మహిళా సంఘాల బలోపేతానికి వీవోఏలు కృషి చేయాలి

జైనథ్, డిసెంబర్ 20 : గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి వీవోఏలు కృషి చేయాలని ఐకేపీ ఏపీఎం భగవాండ్లు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘం పరిధిలో ఉన్న సంఘాలన్నింటికి సమావేశాలు నిర్వహించి, సంఘం లావాదేవీలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. సమావేశంలో సీసీ నాందేవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్టీ వెంకట్ రెడ్డి, , గంగారాం, వీవోఏలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

లక్ష్మణచాంద, డిసెంబర్ 20: మండలంలోని న్యూకంజర్, బోరిగాం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం ఎంపీడీవో రాధిక పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. న్యూకంజర్‌లో గ్రామంలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను రిపేరు చేయించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అంధత్వ నిర్మూలనకు ప్రత్యేక కృషి

ముధోల్, డిసెంబర్ 20: అంధత్వ నిర్మూలనకు ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన కృషి చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్‌లో నిర్వహించిన ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన 28వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ ద్వారా బ్రెయిలీ లిపి పద్ధతిలో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని శాలువాతో సన్మానించారు. ఎల్వీ ప్రసాద్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందజేశారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ పర్యవేక్షకులు నరేశ్, ముధోల్ దవాఖాన పర్యవేక్షకులు సందీప్ రావు, వైద్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్

బాసర, డిసెంబర్ 20 : బాసర సరస్వతీ అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్ బుక్కి వెంకయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న వారిని అధికారులు ఘనంగా ఆహ్వానించారు. అర్చకులు వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తన మనుమడికి అక్షర శ్రీకారం నిర్వహించారు.

వరి కొయ్యలను కలియదున్నాలి

దస్తురాబాద్, డిసెంబర్ 20 : వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని ఏఈవో తిరుపతి అన్నారు. మున్యాల తండా గ్రామంలో శుక్రవారం రైతులకు వరి కొయ్యలను కలియదున్నితే వచ్చే లాభాలు, కాల్చడం ద్వారా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చకుండా వాటిని నేలలో ఎస్ఎస్‌పీ చల్లుకొని కలియ దున్నితే మంచి ఎరువుగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది నా యొక్క పాయింట్ అయిన రేగుంట రాజన్న తండ్రి రేగుంట శివన్న నివాసం: ఇ.నెం.1-172, తల్వేద గ్రామం, నిర్మల్ రూరల్ మండలం, జిల్లా నిర్మల్ గారి యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు, డాక్యుమెంట్ నెం.5779/ 2017 తేది: 31-08-2017 తల్వేద నుండి నిర్మల్ వెళ్ళే దారిలో ఎక్కడో పోయినది. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ నందు 7 రోజులలో ఇవ్వగలరని తెలియజేయుచున్నాను, ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.
సం/- బైరి శ్రీనివాస్, అడ్వకేట్, ప్రియదర్శినినగర్, నిర్మల్, సెల్: 9701437474

సోలార్ ద్వారా పంచాయతీకి ఆదాయం

● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ● ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం సందర్శన

ఇంద్రవెల్లి: ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోలార్ గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ రాజర్షి షా

ఇంద్రవెల్లి, డిసెంబర్ 20 : గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోలార్ ద్వారా విద్యుత్ బిల్లుకు విముక్తి చెప్పి ఆదాయాన్ని పెంచుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల గుర్తింపు సర్వే వివరాలను ఫోన్‌లోని యాప్‌లో పరిశీలించారు. సర్వే వేగం పెంచాలని, త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోలార్ ద్వారా స్ట్రీట్ లైట్ పోల్స్‌కు సోలార్ లైట్లు అమర్చాలన్నారు. ఇంధన, విద్యుత్ శాఖ అధికారులు కలిసి ముత్నూర్‌లో 100శాతం సోలార్ విద్యుత్‌ను అందించాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయ, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రోహిదాస్ ఉన్నారు.

ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

ఎదులాపురం, డిసెంబర్ 20: ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారీగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాలపై కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఈవో జితేందర్, డీఆర్డీవో సాయన్న, ఎంపీడీవోలు, ఎంపీవో, ఏపీడీతో సమీక్షించారు. వన మహోత్సవం, మహిళా శక్తి ఉపాధి భరోసా, స్వచ్ఛ భారత్ మిషన్, సోషల్ ఆడిట్‌లపై అన్ని మండలాలల్లో సాధించిన లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల పరిధిలో కిచెన్ గార్డెన్ 95 ప్రభుత్వ పాఠశాలలో 13,527 కూరగాయల మొక్కలు నాటడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాలలో కిచెన్ గార్డెన్, న్యూట్రి గార్డెన్ కోసం స్థల సేకరణ జరపాలని తెలిపారు. అలాగే నర్సరీల్లో ఈత, ఖర్జూర మొత్తం 468 జీపీల్లో 9 లక్షలు టార్గెట్ కాగా 5,04,500 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇంకా బ్యాలెన్స్ 3,95,500, క్యటిల్ షెడ్ వర్క్స్ 340 పనులకు 232 పనులు మంజూరు కాగా 59 వర్క్ గ్రౌండ్ చేయడం జరిగిందని, పొలం బాటలు (రోడ్స్ టూ అగ్రికల్చర్ ఫీల్డ్స్) వర్క్స్ టార్గెట్ 59.5 కాగా మంజూరైనవి 200, విందులో 6 గ్రౌండింగ్, చెక్ డ్యామ్స్ పనులు టార్గెట్ 51 కాగా 85 మంజూరు 5 గ్రౌండింగ్ అంశాలపై సమీక్షించి లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రయాణికులతో ఆప్యాయతతో మెలగాలి



ఎదులాపురం: ప్రయాణికులకు గులాబిపువ్వు ఇచ్చి శాలువాతో సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

ఎదులాపురం, డిసెంబర్ 20 : ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బంది ఆప్యాయతతో మెలగాలని ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలోమాన్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండులో మర్యాద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికులకు గులాబీ పువ్వులను ఇచ్చి సన్మానించి ఆర్టీసి బస్సు సురక్షితంపై అవగాహన కల్పించారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆర్ఎం సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్ ప్రణీత్, అకౌంట్స్ ఆఫీసర్ శంకరయ్య, ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి

భైంసా, డిసెంబర్ 20 : ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడవద్దని ఆర్టీసీ డిపో మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. భైంసాలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురి ప్రయాణికులకు గులాబీ పూలు అందజేసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, స్టేష న్ మేనేజర్ శేఖర్, కంట్రోలర్ వీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

ఆటో దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

ఎదులాపురం, డిసెంబర్ 20 : ఆదిలాబాద్ రిమ్స్‌లో ఈ నెల 19వ తేదీన ఉదయం 11.30 గంటలకు ఆటో చోరీ కేసును 20 గంటల్లోనే టూటౌన్ పోలీసులు ఛేదించారు. శుక్రవారం ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్‌లోని తాటిగూడకు చెందిన ఎండీ ఇర్ఫాన్ తన కొడుకుకి ఆరోగ్యం బాగలేదని గురువారం రిమ్స్‌లోని చిన్నపిల్లవార్డులో అడ్మిట్ చేయడానికి వచ్చాడు. పార్కింగ్ చేసిన ఆటో కనిపించకపోవడంతో 12.30 గంటలకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు నెహ్రూచౌక్‌లో ఎస్ఐ విష్ణుప్రకాశ్, ఐడీ పార్టీ నరేశ్, గోపాల్, క్రాంతి, సుధాకర్‌రెడ్డి, నరేందర్ వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక ఆటోలో రాంనగర్‌కు చెందిన షేక్ అమన్, షేక్ అబ్దుల్ వస్తున్నారు. ఆటో పత్రాలు అడగడంతో అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటబడి వారిని పట్టుకున్నారు. గురువారం రిమ్స్‌లో ఆటోని దొంగలించి కిన్వాట్‌లో అమ్మడానికి వెళ్తున్నామని నేరం ఒప్పుకున్నారు. అలాగే మావల పోలీస్ స్టేషన్‌లో పరిధిలోని రాంనగర్ కాలనీలోని ఇంట్లో షేక్ అమాన్ రూ.20వేలు దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. అరెస్టు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఇట్టి కేసును 20 గంటలలో ఛేదించినందుకు డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వారిని అభినందించారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

పట్టుబడిన గంజాయి, నిందితుడితో పోలీసులు

బోథ్, డిసెంబర్ 20 : పొచ్చెర బస్టాండ్ ప్రాంతంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం పట్టుకున్నట్లు బోథ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు... సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బోథ్ నుంచి పొచ్చెర జలపాతం వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పొచ్చెర బస్టాండ్ ప్రాంతంలో బస్సి చందర్ సింగ్ వద్ద నల్లటి కవర్‌లో గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. నేరడిగొండ మండలం రాజులతండాకు చెందిన బస్సి చందర్ సింగ్ తన పొలంలో గంజాయి పండించి దానిని బోథ్, ఇచ్చోడ మార్కెట్‌లో అమ్మడానికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి 480 గ్రాములు ఉండగా దాని విలువ రూ.12 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. పట్టుకున్న వారిలో ఎస్ఐతో పాటు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ఆడె శ్రీకాంత్, నరేశ్, అశోక్ ఉన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

తాంసి, డిసెంబర్ 20 : తాంసి(బీ) గ్రామానికి చెందిన కాడిగిరి సంతోష్ (32) మనస్థాపానికి గురై మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్ కాలేయ వ్యాధితో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. గురువారం విద్యుత్ సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహించడానికి వెళ్లిన సంతోష్ మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. గమనించిన సిబ్బంది రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సంతోష్ గురువారం రాత్రి మృతి చెందాడు. భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌చార్జి ఎస్ఐ భాస్కర్ తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పరామర్శిస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, డిసెంబర్ 20 : ఆదిలాబాద్‌కు చెందిన ఏఎస్ఐ సిరాజ్ తండ్రి మహ్మద్ హుస్సేన్ ఖాన్, బీఆర్ఎస్ కార్యకర్త వాజిత్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ,మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆయన వెంట నాయకులు సాజీదుద్దీన్, యూనిస్ అక్బానీ ఉన్నారు.

సోన్, డిసెంబర్ 20 : వెంకటాపూర్ గ్రామంలో ముతాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజారెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు విజయ్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టారు

లోకేశ్వరం, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసులు పెట్టడంపై సోషల్ మీడియా మండలాధ్యక్షుడు బండి ప్రశాంత్ ఖండించారు. ఏడాదిగా పాలన చేతగాక రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టింది చాలక ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష గట్టి జైల్లో పెట్టాలని కుట్రలు చేస్తోందన్నారు.

ఇంధన పొదుపుతో ప్రగతి సాధ్యం

ఇంధన పొదుపుపై అవగహన కల్పిస్తున్న అధికారులు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 20: గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఇంధన పొదుపును పాటిస్తే త్వరగతిన ప్రగతి సాధ్యమవుతుందని ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ముత్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐక్యతతో గ్రామాభివృద్ధికి పాటుపడుదాం

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్

నార్నూర్, డిసెంబర్ 20 : ఐక్యతతో గ్రామాభివృద్ధికి పాటుపడదామని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో జవహర్‌లాల్ అధ్యక్షతన పెసా గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్నూర్ పంచాయతీలో అన్ని వర్గాలు నివాసం ఉంటాయని, అందరి ఐక్యతతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, పెసా కోఆర్డినేటర్ రాథోడ్ సికిందర్, ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు, సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావు, దళితరత్న అవార్డు గ్రహీత నర్సింగ్‌మోరే, పంచాయతీ కార్యదర్శి మోతీరాం, గ్రామ పెద్దలు యశ్వంత్ రావ్, మహేందర్, సుభాష్, భిక్షపతి, గోవింద్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణానికి భూమిపూజ

భీంపూర్, డిసెంబర్ 20 : భీంపూర్‌లో రూ 3 లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణానికి శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి , ఏపీవో సంగీత , ఈసీ నరేందర్, కార్యదర్శి సాయినందన , మాజీ సర్పంచ్ మడావి లింబాజీ, నాయకులు జాదవ్ రవీందర్, రాథోడ్ ఉత్తమ్, ధరంసింగ్, పురుషోత్తం పాల్గొన్నారు.

ఆనంద్ మేళా

తలమడుగు, డిసెంబర్ 20: ఖోడద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆనంద్ మేళాను శుక్రవారం మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. ముందుగా డిజిటల్ బోర్డ్, కంప్యూటర్ క్లాసులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రావ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌రావ్, ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

28న జాబ్ మేళా

ఉట్నూర్, డిసెంబర్ 20: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన యువతకు ఉపాధి కలించేందుకు ఈ నెల 28న ఉట్నూర్‌లోని కుమంభీం కాంప్లెక్స్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రిటైల్, సెక్యూరిటీ, మార్కెటింగ్, ఫార్మ, హెల్త్ సెక్టర్ కంపనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

తాంసి, డిసెంబర్ 20: తాంసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాంసి పీఏసీఎస్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన పీఏసీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్షక మిత్ర పథకం కింద అందిస్తున్న ఎకరానికి రూ.2 లక్షల రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ధనుంజయ్, సీఈవో కేశవ్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు..

ఎదులాపురం, డిసెంబర్ 20 : చాందా(టీ) బైపాస్ రోడ్డు వద్ద రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురిలో భద్రపరిచారు. కాగా మృతుడి సంబంధీకులు ఎవరు రాకపోవడంతో ఎస్ఐ ముజాహిద్ స్మైల్ సొసైటీ ప్రతినిధులకు సమాచారం అందించారు. వారు ముందుకు వచ్చి శుక్రవారం మృతదేహానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, సురేశ్, రవికాంత్, కిరణ్, రామకృష్ణ, సాయిగౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

డాక్యుమెంట్స్ పోయినది
మామిడాల నర్సయ్య తండ్రి: నర్సయ్య, ని॥ శాంతినగర్, భానాపూర్, జిల్లా నిర్మల్ గారికి చెందినటువంటి 23-111, 23-112, 23-113, 23-114, యొక్క ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3277/2005 పడిపోయినది దొరికినవారు దయచేసి సంప్రదించండి. సెల్ నెం. 94411 79271

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణానికి సర్వే

కాలువ నిర్మాణం కోసం సర్వే చేస్తున్న నీటి పారుదల, రెవెన్యూ అధికారులు

కుంటాల, డిసెంబర్ 20 : శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి కాళేశ్వరం ప్రాజెక్టు, ప్యాకేజ్ 27 కింద మండలంలోని ఆయా గ్రామాల పంట భూములకు సాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా చేపట్టబోయే డిస్ట్రిబ్యూటరీ కాలువ -13 నిర్మాణానికి శుక్రవారం వెంకూర్ శివారులో అధికారులు సర్వే చేపట్టారు. 2009లో అనుమతి పొందిన ఈ ప్రాజెక్టుకు నీటి పారుదల ఇంజినీరింగ్ అధికారులు అలైన్‌మెంట్ గుండా వేస్తున్న పెగ్ మార్కింగ్ ఆధారంగా రెవెన్యూ సిబ్బంది సర్వే చేస్తున్నారు. ఇక్కడ ఇరిగేషన్ ఏఈ ఎస్ గంగాధర్, రెవెన్యూ సర్వేయర్ సాయిలు, ఆర్ఐ అడెల్లు, నిర్వాసిత రైతులు ఉన్నారు.

ఎస్ఎస్‌ప ఉద్యోగుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించండి

ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎస్‌ప ఉద్యోగులు

కుభీర్, డిసెంబర్ 20: తాము ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతంతో పని చేస్తున్నామని ఎన్నికల సమయంలో ఎస్ఎస్‌ప ఉద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రోజూ ధర్నా చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఈ విషయమై అసెంబ్లీలో ప్రస్తావించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు శుక్రవారం కుభీర్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకుడు వడ్నం దత్తాత్రి, ఆర్ట్ టీచర్ పర్వత్‌వార్ సాయిశ్యాం, సట్ల గంగాధర్, లింగాల అరవింద్, లక్ష్మణ్, పోతన్న, మోరే ఆనంద్‌రావు, పుప్పాల గణేశ్, ప్రమోద్, నాయకులు శంకర్ ఉన్నారు.

ఐకేపీ వీవోఏల మండల కమిటీ ఎన్నిక

ఎన్నికైన కమిటీ సభ్యులు

జైనథ్, డిసెంబర్ 20 : ఉమ్మడి మండల ఐకేపీ వీవోఏల నూతన జాయింట్ యాక్షన్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాలేకర్ ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రామన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆశన్న, ఉపాధ్యక్షులుగా సంతోష్, జీ లలిత, మమత, కార్యదర్శిగా సవిత, సహాయ కార్యదర్శిగా రామారావ్, స్వప్నను ఎన్నుకున్నారు.

సీపీఐ శత వార్షికోత్సవం

భైంసా, డిసెంబర్ 20: భైంసాలోని బస్టాండ్ వద్ద సీపీఐ శతవార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్ హాజరై పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందని వాటికి వ్యతిరేకంగా సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉపాళి, ముత్యం, విఠల్, జావిద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోథ్, డిసెంబర్ 20 : ఇచ్చోడలోని 132/33 కేవీ నుంచి బజార్‌హత్నూర్ మీదుగా సొనాల వరకు ఉన్న 33 కేవీ లైన్‌లో మరమ్మతుల మూలంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బజార్‌హత్నూర్, సొనాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇచ్చోడ, డిసెంబర్ 20: ఇచ్చోడ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్చోడ, నర్సాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రిమ్స్ నుంచి బైక్ మాయం

ఎదులాపురం, డిసెంబర్ 20: ఆదిలాబాద్ రిమ్స్ నుంచి ద్విచక్ర వాహనం దొంగతనమైనట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావ్ తెలిపారు. రిమ్స్‌లో పేషంట్ కేర్ పని చేసే బీ ని